

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com



నిజామాబాద్
కామారెడ్డి

గురువారం 11 సెప్టెంబర్ 2025 6 పేజీలు


### ఇందిరమ్మ ఇళ్లను

## త్వరగా నిర్మించుకోవాలి

### - గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయపాల్ రెడ్డి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలోని మాచారెడ్డి మండలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా నిర్మించుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని గృహాలను నిర్మించుకోవాలని గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. విజయపాల్ రెడ్డి పాల్వంచ మండలంలోని ఇస్సాయిపేట్, పాల్వంచ గ్రామాలలో, మాచారెడ్డి మండలంలోని లక్ష్మీరావులపల్లి గ్రామంలోని వివిధ నిర్మాణ దశలలో (మిగతా 2లో)





### చాకలి ఐలమ్మ స్ఫూర్తి

## అందరికీ ఆదర్శం

### - నిజామాబాద్ కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శం అని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు.చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బుధవారం వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. వినాయక్ నగర్‌లో గల ఐలమ్మ విగ్రహానికి కలెక్టర్, అదనపు కలెక్టర్ అంకిత్, ఇతర జిల్లా శాఖల అధికారులు, వివిద కుల సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పెత్తం దారి వ్యవస్థకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ స్ఫూర్తి దాయకమైన పోరాటం చేశారని గుర్తు చేశారు. తన హక్కుల కోసం ఎలుగెత్తి చాటిన సాహస వీరనారి ఐలమ్మ అని కొనియాడారు. చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకుని, ఆమె ఆశయాల సాధనకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నర్సయ్య, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



### సీఎం పర్యటన సందర్భంగా భద్రత చర్యల ఏర్పాట్లు

## పరిశీలించిన జిల్లా ఎస్పీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఈనెల 15న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో బీసీ డిక్లరేషన్ అమలు సంబరాలను నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి, కర్ణాటక సీఎం సిద్దరామయ్యతో పాటు ప్రముఖులు హాజరు కానున్నారు. ఇప్పటికే సభాస్థలిని కేబినెట్ మంత్రులు పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రాక సందర్భంగా సభా ప్రాంగణం హెలిప్యాడ్ ప్రత్యేక పార్కింగ్ వివిధ ప్రాంతాలను విఐపిల రాకపోకల మార్గాలను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర బుధవారం రోజున పరిశీలించారు. అలాగే సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా (మిగతా 2లో)





### పొందుర్తి పెట్రోల్ పంపు వద్ద

## రోడ్డు ప్రమాదం

### - ఒక వ్యక్తి మృతి, మరో వ్యక్తికి స్వల్ప గాయాలు

### - 40 గొర్రెలు మృతి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం ఎన్ హెచ్ 44 హైవేపై రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందగా మరో వ్యక్తికి స్వల్ప గాయాలైనట్లు తెలిసింది. రోడ్డు ప్రమాదంలో 40 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. మహబూబ్ నగర్‌కు చెందిన(మిగతా 2లో)

### ఎస్‌హెచ్‌ఓ.. ఇద్దరు

## హోంగార్డుల సస్పెండ్

### - ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### - జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలోని రాజంపేట మండలం గణేష్ నిమజ్జన సమయంలో విధుల్లో తీవ్ర నిర్లక్ష్యం అలసత్వంగా వ్యవహరించినందుకు గాను రాజంపేట ఎస్‌హెచ్‌ఓ ఆర్ దత్తాత్రేయ గౌడ్‌ని ఏఆర్ హెడ్ క్వార్టర్స్ కి అటాచ్ చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు ప్రస్తుతం విఆర్‌ఓ ఉన్న ఎన్ రాజు ఎస్సైని రాజంపేట ఎస్ హెచ్ ఓ గా అదనపు బాధ్య తలు ఇవ్వడం జరిగింది. దేవునిపల్లి పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న హోం గార్డ్ మొగులయ్య ఈనెల 25న ఇలాంటి పర్మిషన్ లేకుండా విధులకు గైరాజరైనందుకు అంతే కాకుండా రాజకీయ కార్యకల పాలలో స్వయంగా పాల్గొంటున్నారని అందిన నివేదిక ఆధారంగా (మిగతా 2లో)

# ఇందిరమ్మ ఇళ్ళను త్వరగా నిర్మించుకోవాలి

**(మొదటి పేజి తరువాయి)**

నిర్మాణంలో ఉన్న ఇండ్లను పర్యటించి లబ్ధిదారులకు ఇందిరమ్మ కమిటీ మెంబర్లకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమునకు సంబంధించి పూర్తి అవగాహన కల్పించారు. లబ్ధిదారుల సందేహములను నివృత్తి పరిచారు .ఇట్టి కార్యక్రమంలో లబ్ధిదారులకు వారు స్వయంగా స్టేజి ఫోటోలను అప్లోడ్ చేయు వివరములను మరియు లబ్ధిదారులు ఏదైనా వివరములు మరియు సమస్యలు విన్నవించుటకై ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 18005995991 గూర్చి వివరించడం జరిగింది. ఇట్టి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమునకు సంబంధించి అవసరమగు ఇసుకను ప్రభుత్వం సంబంధిత మండల రెవెన్యూ అధికారి ద్వారా లబ్ధిదారులు ట్రాక్టర్ కిరాయి,లేబర్ ఏర్పాటు చేసుకొని ఉచితంగా సరఫరా చేయబడుటకు వివరములను తెలియజేసినారు. ఇట్టి గృహ నిర్మాణములకు సంబంధించి ఎవరికిని ఎలాంటి డబ్బులు ఇవ్వవలసిన అవసరం లేదని, ఇవ్వకూడదని తెలియజేయడం జరిగినది. లబ్ధిదారులు తమకు సంబంధించిన వివరాలను ఇందిరమ్మ వెబ్సైట్లో స్వయంగా తెలుసుకోవచ్చునని ఇందిరమ్మ ఇండ్ల ప్రభుత్వ వెబ్సైట్ గురించి తెలియజేసినారు. ఈ పర్యటనలో భాగంగా పాల్వంచ మండలములో నిర్మించినటువంటి నమూనా గృహమును సందర్శించి లబ్ధిదారులు ఇందిరమ్మ కమిటీ సభ్యులకు తక్కువ ఖర్చుతో దృఢంగా ఇంటి నిర్మాణం చేసుకొనుటకు అవగాహన కల్పించినారు. ఇట్టి కార్యక్రమంలో వై సుభాష్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (హౌసింగ్), ఎం శ్రీనివాస్ ఏ ఈ (హౌసింగ్), ఎంపీడీవో లు పాల్వంచ మరియు మాచారెడ్డి సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బోర్గం వాగులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం.

**సూర్య మోపాల్**

మోపాల్ మండల్ బోర్గం గ్రామ వాగులో బుధవారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. నాలుగో టౌన్ పోలీసస్టేషన్ పరిధిలోని బోర్గం వంతెన పక్కన వాగులో స్థానికులు మృతదేహన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులకు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటకు తీయించారు. మృతుడు వయసు సుమారు 35-40 ఏళ్లు ఉంటుందని అంచనా వేశారు వాగులో పడి మృతి చెందాడా లేక హత్యకు గురయ్యాడా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## అధిక వర్షాలతో దెబ్బతిన్న జంగమ్మర్రి - మామ్డాపూర్ రోడ్ పునరుద్ధరణ.

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



జంగమ్మర్రి నుండి మామ్డాపూర్ వరకు ఆర్ అండ్ బి రహదారి ఇటీవల కురిసిన అతి భారీ వర్షాల కారణంగా దెబ్బతింది. రహదారి పైభాగం కొట్టుకుపోవడంతో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.ఈ పరిస్థితిని గమనించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ ఎస్డిఆర్ఎఫ్/ ఎన్డిఆర్ఎఫ్ నిధుల నుంచి రూ.10 లక్షలు మంజూరు చేశారు. ఈ నిధులతో రహదారి మరమ్మతు పనులు వేగంగా కొనసాగుతున్నాయి. రాబోయే రోజుల్లో రహదారిని పూర్తిగా పునరుద్ధరించి రాకపోకలకు అనుకూలంగా మార్చే చర్యలను ఆర్ అండ్ బి అధికారులు చేపడుతున్నారు. ఈ సందర్భంగా జరుగుతున్న పనులను ఈఈ మోహన్ పరిశీలించారు పనుల నాణ్యత పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరును నాణ్యతతో పనులు జరగాలన్నారు.

## ఉపాధ్యాయులు దేశానికి మార్గదర్శకులు

### - జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్

**సూర్య- బిక్కనూర్**



ఉపాధ్యాయులు దేశానికి మార్గదర్శకులని, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 18 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, మండల విద్యా వనరుల అధికారి రాజా గంగారెడ్డి, డిప్యూటీ తాహసిల్దార్ రోజా రెడ్డి, నోడల్ అధికారి శ్రీనాథ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## చాకలి ఐలమ్మ అందరికి స్ఫూర్తి

**సూర్య బాల్కొండ/ముప్కాల్**



ముప్కల్ మండలంలోని పలు గ్రామాల్లో చాకలి ఐలమ్మకు వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె భూమి కోసం భక్తి కోసం చేసిన పోరాటం మరవలేనిదని అన్నారు. రజక సంఘాల సభ్యులందరూ కలిసి ఐలమ్మ సేవలు అందరికీ స్ఫూర్తి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ముప్కల్ హనుమాన్లు, నవీన్, రాము తదితర సభ్యులు పాల్గొన్నారు.

## ఇల్లు కూలిపోయిన కుటుంబానికి బియ్యం బట్టలు పంపిణి

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని సజ్జనపల్లి గ్రామానికి చెందిన కర్రోళ్ల రమేష్ ఇల్లు మొన్న కురిసిన అకాల వర్షాలకు కూలిపోవడంతో లింగంపేట్ మండల టిడిపి అధ్యక్షుడు భీమ్రావ్ కుటుంబాన్ని పరామర్శించారు.బుధవారం గ్రామానికి టిడిపి బృందంతో వెళ్లి కుటుంబానికి బియ్యం,పప్పు బట్టలు అందజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు విశ్వేశ్వర్ శర్మ,పోల్కంపేట్ వెంకటరెడ్డి,రాజు,కిషన్, నాన్య,జగ్య,తిరుపతి,సాయిలు ఎక్కపల్లి రాములు ోచయ్య,కన్నాపూర్ భూమయ్య,కాశి రాములు పాల్గొన్నారు.

## నిజాం పాలనలో దోపిడీని ఎదుర్కొన్న చాకలి ఐలమ్మను స్మరించుకున్న ప్రజలు

**సూర్య రాజంపేట**



నిజాం పాలనలో భూస్వాముల దోపిడీకి ఎదురొడ్డి భూపోరాటానికి నాంది పలికిన చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా రాజంపేట మండల కేంద్రంతో పాటు పొందుర్తి, శివాయిపల్లి, ఆరేపల్లి, అర్గొండ, అన్నారం, కొండాపూర్, ఎల్లారెడ్డిపల్లి, గుండారం, సిద్దాపూర్ గ్రామాల్లో ఘనంగా నివాళులర్పించారు. భూపోరాటం ద్వారా లక్షల ఎకరాల భూమి పేదలకు పంపిణీ కావడానికి కారణమైన ఐలమ్మ త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. 1985 సెప్టెంబర్ 10న ఆమె అనారోగ్యంతో కన్నుమూసిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమాలలో వివిధ గ్రామాల రజక సంఘం అధ్యక్షులు, సభ్యులు, మహిళలు, విద్యార్థులు పాల్గొని ఐలమ్మకు పుష్పాంజలి ఘటించారు. 2015లో పాలకుర్తిలో బృందా కారత్ ఆవిష్కరించిన ఐలమ్మ కాంస్య విగ్రహాన్ని కూడా నేతలు ప్రస్తావించారు.

## చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా నివాళులు.

**సూర్య బాన్సువాడ రూరల్**



తెలంగాణ సాయుధ పోరాట యోదురాలు, స్వర్గీయ చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని పురస్కరించుకొని బాన్సువాడ పట్టణంలోని తాడ్కోల్ రోడ్డులో ఉన్న ఆమె విగ్రహానికి రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహా దారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అగ్రోస్ చైర్మన్ శ్రీ కాసుల బాలరాజు లు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.బాన్సువాడ సబ్ కలెక్టర్ శ్రీమతి కిరణ్మయి, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ నాయకులు,రజక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. తెలంగాణ ప్రజల హక్కుల కోసం,సామాజిక సమానత్వం కోసం పోరాడిన చాకలి ఐలమ్మ త్యాగాలను స్మరించుకుంటూ,ఆమె ఆదర్శాలను కొనసాగించాలని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా పోచారం శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర అగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు గారు చాకలి ఐలమ్మ పోరాటం ప్రేరణగా నిలవాలని,సమాజానికి ఆమె చేసిన సేవలను గౌరవించుకోవాలని పిలుపు నిచ్చారు.

## సీఎం పర్యటన సందర్భంగా భద్రత చర్యల ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎస్పీ

**(మొదటి పేజి తరువాయి)**

ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ సీఎం పర్యటన నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ట్రాఫిక్ నియంత్రణ విఐపి రాకపోకల భద్రత చర్యలు కఠినంగా అమలు చేయాలని పోలీసు అధికారు లకు సూచించారు. ప్రత్యేక పార్కింగ్ ప్రాంతాల్లో సైన్ బోర్డులు దిశ సూచికలు ఏర్పాటు చేయాలని అధికారుల తో సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి నర్సింహారెడ్డి కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి పట్టణ సీఐ నరహరి కామారెడ్డి రూరల్ సీఐ రామన్ దేవునిపల్లి ఎస్సై తో పాటు ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పొందుర్తి పెట్రోల్ పంపు వద్ద రోడ్డు ప్రమాదం

**(మొదటి పేజి తరువాయి)**

గొర్రెల కాపరులు తన గొర్రెల మందను తీసుకొని వస్తున్న క్రమంలో అతివేగంగా వచ్చిన లారీ ఒకసారి గొర్రెల మంద పైనుండి వెళ్లి గొర్రెలు అక్కడికక్కడే నుజ్జు నుజ్జు కాక ఒక వ్యక్తి మృతి చెందగా మరొక వ్యక్తికి స్వల్ప గాయాలైనట్లు తెలుస్తుంది. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఎస్హెచ్ఓ.. ఇద్దరు హెూంగార్డుల సస్పెండ్

**(మొదటి పేజి తరువాయి)**

మొగులయ్యను విధుల నుండి సస్పెండ్ చేయడం జరిగింది. కామారెడ్డి గణేష్ నిమజ్జన సమయంలో హెూంగార్డ్ ఈ సత్యనారాయణ ను బందోబస్తు డ్యూటీకి నియమించడం జరిగింది ముఖ్యమైన డ్యూటీ నుండి గైరాజరయ్యారని ఆధారంగా సత్యనారాయణ విధుల నుండి సస్పెండ్ చేయడం జరిగింది వీధులలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు విధుల నుండి గైరాజరైన శాఖా పరమైన కఠిన చర్యలు తప్పవని ప్రజల నమ్మకాన్ని నిలబడే దిశగా ప్రతి ఒక్కరు విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు.

## ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య.

**సూర్య మోపాల్**



నిజామాబాద్ జిల్లా కేంద్రంలో దారుణం చోటు చేసుకుంది. నగరంలోని పంచాయతీ రాజ్ కాలనిలో ఒక యువకుడు ఆత్మహత్యకు పాల్పడటం స్థానికంగా చర్చనీయా%శీ%శంగా మారింది. సూరజ్ రావు (22) అనే యువకుడు తన ఇంటిలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన మంగళవారం రాత్రి జరిగినట్లుగా తెలుస్తుంది. సూరజ్ రావు తండ్రి పద్మారావు అటవీ శాఖలో విధులు నిర్వహిస్తున్నారు. అటవీ శాఖ అధికారి తనయుడు ఇలా ఆత్మహత్యకు పాల్పడటం చర్చకు దారితీసింది. యువకుడి ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. నిజామాబాద్ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. అటవీ శాఖ అధికారి ఇంట్లో విషాదం చోటుచేసుకోవడంతో ఆ శాఖ సిబ్బంది, అధికారులు పద్మారావు ఇంటికి చేరుకున్నారు. భాధిత కుటుంబాన్ని ఓదార్చి ధైర్యం చెప్పారు.

## బిక్కనూరులో నూతన ఓటర్ జాబితా ప్రచురణ

**సూర్య- బిక్కనూర్**



స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో మండల కేంద్రానికి చెందిన మూడు ఎంపీటీసీ స్థానాల నూతన ఓటర్ జాబితాను ప్రచురించారు. ఇటీవల ఓటర్ జాబితాను ప్రచురించగా పలువురు తెలిపిన అభ్యంతరాలను సరిచేసి తుది ఓటర్ జాబితాను సిద్ధం చేసినట్లు గ్రామ పంచాయతీ కార్యనిర్వాహణాధికారి మహేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్ర ̆మంలో జూనియర్ అసిస్టెంట్ సిద్ధిరాములు, ఆపరేటర్ మహేష్, సిబ్బంది పాల్గొన్నారు

## రేషన్ కార్డులను పంపిణీ చేసిన తహసిల్దార్ సవాయిసింగ్

**సూర్య నిజాంసాగర్**



మహమ్మద్ నగర్ మండల తహసిల్దార్ కార్యాలయంలో రేషన్ కార్డులను తహసీల్దార్ సవాయి సింగ్ లబ్దిదారు లకు బుధవారం పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డులను మంజూరు చేసిందన్నారు.మండలంలోని గ్రామాల్లో 185 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ నాయకులు మల్లయ్య గారి ఆకాష్,సీనియర్ నాయకులు ఇష్తకర్ అలీ,గుడెపు భూమయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం వెంటనే విద్యార్థుల స్కాలర్షిప్ విడుదల చేయాలి

- భారతీయ విద్యార్థి మోర్చ.(BVM) - పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని
- విద్యా శాఖ మంత్రి వెంటనే స్పందించాలని - ముఖ్యమంత్రి కామారెడ్డి పర్యటన రాకముందే బకాయిలను విడుదల చేయాలి
- రాష్ట్ర కార్యదర్శి వియం విఠల్ డిమాండ్ - భారీ ర్యాలీ

**సూర్య కామారెడ్డి టౌన్**

భారతీయ విద్యార్థి మోర్చ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్ అలాగే బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ స్కీమ్ విడుదల చేయాలని కామారెడ్డి జిల్లా కేంద్రంలో వేలది మందితో కొత్త బస్టాండ్ నుండి నిజాంసా చౌరస్తా వరకుభారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి వియం విఠల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 9000 కోట్లపైగా విద్యార్థులకు రావలసిన బకాయిలు పెండింగ్లో ఉన్నాయని. అలాగే బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్ కింద రావలసిన డబ్బులు కూడా పెండింగ్లో ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అవుతున్న ఇప్పటివరకు విడుదల చేయకపోవడం సిగ్గుచేటు




అన్నారు. విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఎన్నోసార్లు మంత్రులకు,ఎమ్మెల్యేలకు వినతి పత్రం ఇచ్చిన విడుదల చేస్తామని మాట ఇచ్చి తప్పడం జరిగిందన్నారు. స్కాలర్షిప్ పెండింగ్ లో ఉండడం వలన కార్పొరేట్,ప్రయివేట్ విద్యా సంస్థలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులు గురి చేస్తున్నారు. అలాగే విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం వల్ల విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి ఉంటే వెంటనే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లను బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కామారెడ్డి పర్యటన రాకముందే విద్యార్థులకు పెండింగ్లో ఉన్న బకాయలను విడుదల చేయాలని హెచ్చరించారు.లేనిపక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భారతీయ విద్యార్థి మోర్చ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యశ్వంత్, అర్బస్ ఖాన్, జిల్లా ఇన్చార్జి పెరుమాండ్ల బుల్లెట్ చక్రవర్తి, నాయకులు గడ్డం రవి, చిట్యాల లింగం, ప్రసాద్,రాజు, శివకుమార్,మనోజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## మిర్జాపూర్ లో నీటి సమస్యపై నిరసన

**సూర్య నసురుల్లాబాద్**



నసురుల్లాబాద్ మండలం మిరాజ్జపూర్ గ్రామంలోని 2వ,3వ 6వ వార్డుల్లో నీటి సమస్య తీవ్రంగా మారడంతో, బుధవారం ఉదయం గ్రామస్తులు కాలి బిందెలతో నిరసన తెలిపారు. మూడు నెలలుగా తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతు న్నామని,మిషన్ భగీరథ నీరు బురదగా వస్తూ తాగడానికి,వాడదాని కి పనికిరాక పోతోందనివారు ఆవేదన వ్యక్తం చేశా రు.గ్రామంలో ఉన్న బోర్లు మరమ్మతులు చేయకపోవడంతో ప్రజలు నీటి కోసం తిప్పలు పడుతు న్నారని వీధి దీపాలు వెలగడం లేదని, పారిశుధ్య నిర్వహణ సరిగా లేక చెత్త తొలగింపు జరగడం లేదని గ్రామస్తులు ఆరోపిం చారు.పలుమార్లు గ్రామ కార్యదర్శికి ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని, వెంటనే కార్యదర్శిపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశా రు.నీటి సరఫరాలో తీవ్ర అంతరా యం ఏర్పడి ప్రజలు రోజువారీ జీవితం లో ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు తెలిపారు.ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు సబ్బిది రమేష్, సబ్బిడి మోగులవ్వ, మోహన్,కులకర్ణి సురేష్, శ్రీకాంత్, కమ్మరి విఠల్, వినయ్, ప్రవీణ్, అనిత,గంగామని,రజనీ, జంగిలి మదాబాయ్, గంగారాం, వారాల పద్మ, జంగికి హన్మాండ్లు, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో ఎంతో ఉత్తమమైనది ఉపాధ్యాయ వృత్తి

**సూర్య రెంజల్**



సమాజంలో ఎంతో గౌరవమైన మరియు ఉత్తమమైనది ఉపాధ్యాయ వృత్తి అని తహసిల్దార్ శ్రవణ్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి కట్ట ఆంజనేయులు తెలిపారు. బుధవారం రెంజల్ మండలం కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సన్మానోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ పాఠశాలకు చెందిన పదిమందిని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నుకోవడం జరిగిందని సాయన్న దూపల్లి, హరికృష్ణ సాటాపూర్, ఖాజ కలీముద్దీన్ నీలా, పురుషోత్తం టిఎస్ మోడల్, నాగమణి కల్యాపూర్, లక్ష్మీ దేవమ్మ ధూపల్లీ, నికత్ జబీన్ నీలా, షబానా బేగం సాటపూర్, నర్సింగారావు తాడిబిలోలీ, స్వప్న కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నుకోవడంతో వారికి పూలమాల, శాలువులతో, సన్మానించి ప్రశంస పత్రాలని అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల అధ్యక్షుడు సోమలింగం గౌడ్, ప్రధాన కార్యదర్శి కిషోర్, కాంప్లెక్స్ హెచ్ఎం ఆదినారాయణ, ప్రధానోపాధ్యాయులు రేఖ, ఈశ్వర్, పి ఆర్ టియు రాష్ట్ర అసోసియేట్ తాహెర్, శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఐలమ్మకు బిజెపి నాయకుల నివాళులు

**సూర్య బాన్సువాడ రూరల్**



భారతీయ జనతా పార్టీ బాన్సువాడ శాఖ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం పట్టణంలోని ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు కొనాల గంగారెడ్డి మాట్లాడుతూ, భూమికోసం, భుక్తికోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన ఐలమ్మ తెలంగాణ తెగువను ప్రపంచానికి తెలియజేసిందన్నారు. మహిళలకు ఆదర్శంగా నిలిచిన వీరవనిత ఆమె" అని ప్రశంసించారు. దేశంలోని మహిళలంతా చాకలి ఐలమ్మ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, కిసాన్ మోర్చాజిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, మాజీ అసెంబ్లీ కన్వీనర్ చిదుర సాయిలు దాకయ్య, పట్టణ ఉపాధ్యక్షులు గజ్జల మహేష్, గుడుగుట్ల అనిల్, రామకృష్ణ,నాయకులు కొండని గంగారం, శంకర్ సాయిరెడ్డి, భూమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రిలోని ప్రసవాలకు కృషి

**-మండల వైద్యాధికారి**

**సూర్య- బిక్కనూర్**



ప్రతి గర్భిణీ ప్రభుత్వ ఆసుపత్రిలోని ప్రసవం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని మండల వైద్యాధికారి హేమీమా చెప్పారు. బుధవారం మండలంలోని వివిధ ప్రాంతాలకు చెందిన గర్భిణీలను మెరుగైన వైద్య పరీక్షల నిమిత్తం 102 అంబులెన్స్ ద్వారా కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించి అక్కడ వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించిన అనంతరం తిరిగి 102 సిబ్బంది వారి వారి గ్రామాలకు చేర్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్య ఆరోగ్య సిబ్బంది గర్భిణీలకు కల్పిస్తున్న అవగాహన కార్యక్రమాల వల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెరిగిందని, వైద్య ఆరోగ్య సిబ్బంది కలిసికట్టుగా ప్రభుత్వ ఆసుపత్రిలో సుఖ ప్రసవాలపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు

## వీరనారి చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలి

**సూర్య- బిక్కనూర్**



భూమి కోసం, భక్తి కోసం పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, జిల్లా సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు నర్సింలు యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం స్వర్గీయ చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మండలంలోని జంగంపల్లిలో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరేష్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు శివలింగం, గ్రామ అఖిలపక్ష నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రెవెన్యూ సిబ్బంది సేవలు అభినందనీయం

**- ఎమ్మార్వో సునీత దేవి**

**సూర్య- బిక్కనూర్**



రెవెన్యూ సిబ్బంది సేవలు అభినందనీయమని, ఎమ్మార్వో సునీత దేవి చెప్పారు. బుధవారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో పనిచేస్తున్న నలుగురు జిల్లాలోని వివిధ ప్రాంతాలకు జిపిఓలుగా బదిలీపై వెళుతున్న సందర్భంగా ఎమ్మార్వో కార్యాలయంలో వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ బదిలీపై వెళుతున్న రెవెన్యూ సిబ్బంది అంకితభావంతో పనిచేసే మంచి పేరు సంపాదించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాలయ్య, కార్యాలయ సిబ్బంది అనిల్, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు

## ఘనంగా జన్మదిన వేడుకలు

**సూర్య మోర్తాడ్**



మోర్తాడ్ మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవస్థానంలో బాల్కొండ నియోజకవర్గం ఇన్చార్జ్ డాక్టర్ ఏలేటి మల్లికార్జున్ రెడ్డి జన్మదిన వేడుకలను బిజెపి నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. బిజెపి సీనియర్ నాయకులు లక్ష్మి పటేల్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులు కలిసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. అనంతరం లక్ష్మీ పటేల్ మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో,జీవించాలని దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. నిస్వార్థంగా ప్రజల కోసం పాటుపడే మా నాయకుడు మల్లికా ర్జున్ రెడ్డి ఎల్లప్పుడు సంతోషంగా ఉండాలని ప్రార్థించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కస్ప లక్ష్మీనర్సయ్య, దడివే దేవేందర్, బావల నర్సయ్య, రాజేష్, సుర్భిరాల, గంగాధర్, రూపేష్, మనోజ్, శేఖర్, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా సోహెల్

**సూర్య- బిక్కనూర్**



మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా మండలంలోని బస్వాపూర్ కు చెందిన సోహెల్ ను నియమించారు.ఈ సందర్భంగా బుధవారం సోహెల్ ను ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అభినందించారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టతకు కృషి చేయాలని సూచించారు. అనంతరం సోషల్ మీడియా కోఆర్డినేటర్ సోహెల్ మాట్లాడుతూ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇంద్రకరణ్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి పనులకు ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తానన్నారు. తనకు అవకాశం కల్పించిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్ ఉన్నారు

## బిక్కనూరులో విషాదం.. గోడకూలి వ్యక్తి మృతి

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్రంలో బుధవారం విషాదం చోటుచేసుకుంది. మండల కేంద్రానికి చెందిన దూదాని జాగిర్ సింగ్ (36) అనే వ్యక్తి గోడ కూలి దుర్మరణం చెందాడు. గత పది రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు తన ఇల్లు సగం కూలగా, ఉదయం కాలకృత్యాలకు వెళ్లిన జాగిర్ సింగ్ పై ఒక్కసారిగా గోడ కూలడంతో బలమైన గాయాలు కాగా కుటుంబీకులు కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించగా అక్కడ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు శిక్ష

**సూర్య- బిక్కనూర్**

మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్షతో పాటు వెయ్యి రూపాయల జరిమానాను జిల్లా రెండవ మెజిస్ట్రేట్ చంద్రశేఖర్ బుధవారం విధించినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. మండలంలోని మోటాట్ పల్లి గ్రామానికి చెందిన గడ్డం ఆంజనేయులు అనే వ్యక్తి మద్యం సేవించి వాహనం నడుపుతుండగా, పోలీసుల తనిఖీలో పట్టుబడగా, బుధవారం మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచినట్లు ఎస్సై తెలిపారు. ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదని ఎస్సై హెచ్చరించారు.

# ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలంటూ నాయక్ పోడుల ధర్నా రాస్తారోకో

## - ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా ఎమ్మెల్యే -సబ్ కలెక్టర్ కిరణ్మయి హామీతో ధర్నా విరమణ

**సూర్య నిజాంసాగర్**

తమకు ఎస్టి కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలంటు ఆదివాసి నాయక్ పోడు సేవా సంఘం ఆధ్వర్యంలో బుధవారం మహమ్మద్ నగర్ మండల కేంద్రంలో బాన్సువాడ ఎల్లారెడ్డి ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా రాస్తారోకో చేశారు. రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేయడంతో వాహనాలు రాకపోకలు నిలిచిపోయాయి.విషయం తెలుసుకున్న నిజాంసాగర్ ఎస్ఐ శివకుమార్, బాన్సువాడ రూరల్ సీఐ తిరుపతయ్య మహమ్మద్ నగర్ చేరుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా సమాచారం అందుకున్న ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ఆదివాసి నాయక్ పోడుల సంఘం జిల్లా అధ్యక్షులు మొట్ట పెంటయ్యతో





ఫోన్లో మాట్లాడారు.సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు.అనంతరం తహసిల్దార్ కార్యాలయం ఎదుట బైటాయించి జిల్లా కలెక్టర్ వచ్చే వరకు నిరసన విరమించమని బైఠాయించారు.విషయం తెలుసుకున్న బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి మహమ్మద్ నగర్ తహసిల్దార్ కార్యాలయానికి చేరుకొని నాయక్ పోడుల తొ మాట్లాడారు. ప్రభుత్వానికి నాయకపోడుల పూర్తి నివేదికను అందజేస్తాం అని అన్నారు. నాయక పోడు కులస్థులకు ఎస్టి కుల ధృవీకరణ పత్రం జారీ చేసేందుకు త్వరలో చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో నిరసనను విరమించి, ఆమెకు వినతి పత్రం సమర్పించారు. అనంతరం బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి తహసిల్దార్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. నాయకపోడులను ఎస్టి కుల ధృవీకరణ పత్రం జారీ పై పలు పిర్యాదులు రావడంతో ఎస్టి కమిషన్ రీసెర్చ్ ఆఫీసర్ పిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్ర స్థాయిలో రీసెర్చ్ చేసి నివేదికలను ప్రభుత్వానికి అందజేశారని,దీంతో కుల దృవీకరణకు తల్లి దండ్రుల కుల దృవీకరణ పత్రంతో పాటు కుటుంబ సభ్యులు,పిల్లలు చదివిన పాఠశాల రికార్డులను, బంధువుల కుల దృవీకరణ పత్రాలను సైతం పరిశీలించి రికార్డుల ప్రకారం కుల దృవీకరణ పత్రం జారీ చేయలని ప్రభుత్వం ఆదేశించినట్లు పేర్కొన్నారు. నాయక పోడులను ఎస్టి కుల దృవీకరణ పత్రం జారిలో జాప్యం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు క్షేత్ర స్థాయిలో పరిశీలించి అర్హులైన వారికి ఎస్టి కుల దృవీకరణ పత్రం త్వరలో జారీ చేస్తామని తెలిపారు . ఈ సమావేశంలో తహసిల్దార్ సవాయి సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయురాలిని సన్మానించిన ఎమ్మెల్యే

## - 12 సంవత్సరాల ఉపాధ్యాయ వృత్తికి దక్కిన అరుద్కెన పురస్కారం

**సూర్య బోధన్**



నిజామాబాద్, కోటగిరి, బోధన్ మండలంలోని సర యు గార్డెన్స్‌లో సోమవారం ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం (ట్రస్మా)బోధన్ డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కోటగిరి శ్రీ వివేకానంద పాఠశాల ఉత్తమ ఉపాధ్యాయురాలుగా పాకల రేణుకను ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా బోధన్ శాసనసభ్యులు ప్రొద్దుటూరు సుదర్శన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయురాలు రేణుక మాట్లాడుతూ 14 సంవత్సరాల ప్రతిఫలమే ఈ యొక్క ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడమని సంతోషాన్ని వ్యక్తపరిచారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలు ఉండడం వల్లనే విద్యార్థులు అనేక విషయాల సాంస్కృతిక, సాంకేతిక, నైపుణ్యాలలో ముందున్నారని వివేకానంద పాఠశాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం, బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు దీటుగా ప్రైవేటు పాఠశాలలో మెరుగైన సదుపాయాలు ఉండటంతోనే పిల్లల్ని ఉపాధ్యాయులు అభివృద్ధి పథంలో ఉంచుతారని, ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయులు పిల్లలను తమ సొంత పిల్లలుగా విద్య బుద్ధులు నేర్పుతూ మంచి మార్గ నిర్దేశకులుగా తీర్చిదిద్దుతున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం తరఫున తన చేతుల మీదు గా ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానించడం ఒక గొప్ప వరంగా భావిస్తున్నానన్నారు. కార్యక్రమంలో ట్రస్మా అధ్యక్షులు కొడాలి కిషోర్, బోధన్ అధ్యక్షులు హరికృష్ణ, ట్రస్మా నాయకులు దిగంబర్, సూర్య ప్రకాష్, శ్రీనివాసరావు, రాజు, సత్యనారాయణ , హనుమంతరావు, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

**సూర్య బాల్కొండ**



భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం అలుపెరుగనిపోరాటం చేసి న చాకలి ఐలమ్మ యొక్క వర్ధంతి ని రజక సంఘం, బాల్కొండలో నిర్వహించి ఆమె తెగువ, పోరాటాన్ని స్మరించుకుంటూ నివాళులర్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కుల పెద్దలు రమేష్, కళ్యాణ్ రాజేందర్, మీర చంద్రశేఖర్, అశోక్, గంగరాజుల రాజేందర్ ముత్యం,మహేష్,చిన్న సాయిలు,గంగాధర్ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సామర్థ్యాల తగ్గట్టు బోధన చెయ్యాలి

## -కాంప్లెక్స్ హెడ్ మాస్టారు శోభారాణి

**సూర్య,లింగంపేట్**



విద్యార్థుల సామర్థ్యాల తగ్గట్టు బోధన చెయ్యాలని ఉపాధ్యాయులకు కాంప్లెక్స్ హెడ్ మాస్టారు శోభారాణి తెలిపారు.ఆమె బుధవారం లింగంపేట్ మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి రోజు విద్యార్థులకు డియస్ఎప్,ఆర్ఎస్ అటెండన్స్ తీసుకోని విద్యార్థుల హాజరు శాతం పెంచాలని అన్నారు.వివిధ పాఠశాలలో పరీక్ష ఫలితాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యాలో వెనుకబడిన పిల్లలకు టి,యల్,యం ఉపయోగించి ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.విద్యార్థులకు లైబ్రరీ పిరియడ్ కేటాయించి పఠన నైపుణ్యం పెంపొందించాలి అని పేర్కొన్నారు.విద్యార్థులకు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందిస్తూ వ్యక్తిగత శుభ్రత గురించి అవగాహన కల్పించాలన్నారు.ఉపాధ్యాయులు వివిధ బోధన పద్ధతుతో విద్యార్థుల అబ్యాసనాన్ని సులభంతరం చెయ్యాలన్మారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా విద్యార్థుల అభ్యసన ఆసక్తి కలిగించి డ్రాప్ అవుట్ తగ్గించాలన్నారు. మధ్యాహ్న భోజనం పై ప్రతి రోజు పర్యవేక్షణ నిర్వహించి విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిచలన్నారు. పెండింగ్ లో వున్నా ఆన్లైన్ వర్క్ పూర్తి చెయ్యాలన్నారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ దత్తురాజు ఆర్పీలు సత్యనారాయణ,హరీష్ దర్శన్,ప్రధానోపాధ్యాయులు సుజాత,దామోదర్, కృష్ణ,రజనిప్రియ,గోవర్ధన్ లాల్,ఉపాధ్యాయులు పద్మ, స్వప్న,అమరేశ్వరి,జ్యోతి,సాయి చందన, సౌమ్య,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించిన ఎంపీడీవో గంగాధర్

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని వడ్డేపల్లి, ఆరేడు, ఆరేపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఎంపీడీవో గంగాధర్ బుధవారం పరిశీలించారు. ఇండ్ల నిర్మాణ పనులను నాణ్యతగా చేసుకోవాలని, నిర్మాణ పనులను వేగవంతంగా చేసి ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు గ్రామపంచాయతీ ల కార్యదర్శులు సతీష్, అంజయ్య, లబ్ధిదారులు, తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్‌కు వరుస రాజీనామాలు

**సూర్య- నవీపేట్**



మాజీ ఎమ్మెల్సీ కవిత రాజీనామాతో మండలంలో బిఆర్ఎస్ ముఖ్య నాయకులు రాజీనా మా బాట పట్టారు. మంగళవారం సొసైటీ చైర్మన్ మగ్గరి హన్మాండ్లు బిఆర్ఎస్ పార్టీ సభ్యతానికి రాజీనామా చేయగా బుధవారం మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షు లు, తుంగిని మాజీ ఎంపీటీసీ నిజాంపూర్ గ్రామానికి చెందిన మారినేని కృష్ణ మోహన్ రావు బుధవారం బిఆర్ఎస్ పార్టీ క్రియశీల సభ్యత్వానికి రాజీనామా చేశారు. రాజీనామా లేఖలు ఫ్యాక్ ద్వారా బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావుకు పంపించారు. ఆయన మాట్లాడుతూ. మా నాయకురాలు బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఏ నిర్ణయం తీసుకున్న దానికి కట్టుబడి ఉంటానని, ఆమె నాయకత్వంలోనే పనిచేస్తానని ఆమెతోనే తన రాజకీయ ప్రయాణమని తెలిపారు.

# చిమ్మపూడి ఫౌండేషన్ పోటీలు

**సూర్య బాల్కొండ**




తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్టాపూర్ లో చిమ్మపూడి ఫౌండేషన్ హైదరాబాద్ వారు నిర్వహించిన పోటీలో మన సామెతలు..జాతీయాలు అంశంపై చక్కగా వ్రాసి జూనియర్ విభాగంలో రంగు వైద్రితి 7వ,తరగతి ప్రథమ, రామగిరి హాసిని6వ,తరగతి ద్వితీయ, సీనియర్ విభాగంలో కచ్చు లాస్యశ్రీ 9వ, తరగతి ప్రథమ, కోల రక్షిత 10వ, తరగతి ద్వితీయ బహుమతులను సాధించారు.విజేతలకు చిమ్మపూడి ఫౌండేషన్ ద్వారా ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు నర్సారెడ్డి, భృగు మహర్షి, రామారెడ్డి, శ్రీనివాస్, పద్మ, ప్రవీణ్, రాజేందర్ గౌడ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా మల్లికార్జున్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్య బాల్కొండ /ముప్కాల్**



బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డిఆర్. ఏలేటి మల్లికార్జున్ రెడ్డి బుధవారం జన్మదినం సందర్భంగా ఘనంగా నిర్వహించారు. బుదవారము ఉదయం మండల కేంద్రంలో మర్రిచేట్టు దేవస్థానం వద్ద పూజా కార్యక్రమం మరియు హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ జరిగింది . ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షుడు గడ్డం సంతోష్ ,జిల్లాఉపాధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్ ,బీజే వైఎం దినేష్ , సీనియర్ నాయకులు ముస్కు భూమేశ్వర్, లింగం , మాజీ ఎంపీటీసీ చిల్క గోపాల్, శ్రీనివాస్ ,నర్సయ్య, శ్రీనివాస్,గోపీనాథ్ ,ముత్యం రెడ్డి,జిల్లా కిషన్ మోర్చా ముస్కు నర్సయ్య, ఎం నర్సయ్య తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# అకాల వర్షానికి నష్టపోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయం

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని పోతాయిపల్లి గ్రామానికి చెందిన పలు కుటుంబాలకు బుధవారం తెలంగాణ సాంస్కృత కళాకారుల సారతి ఆకుల మహేందర్ బృందం ఆర్థిక సహాయం అందజేశారు. మొన్న కుర్షిన వర్షాలకు గ్రామానికి చెందిన రాపర్తి ప్రభాకర్,గన్నారం అల్లవ్వ,గన్నారం చిన్న సాయిలు, గుడిసెలు,రేకుల షెడ్డు కొట్టుక పోవడంతో వారికి ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున సహాయం అందచేశారు.ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబాలు, గ్రామస్తులున్నారు.

# విపత్తు సమయాలలో సమర్థవంతంగా సేవలు అందించాలి

## - ఆపద మిత్ర' మాస్టర్ ట్రైనర్లకు అదనపు కలెక్టర్ హితవు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

అనుకోని రీతిలో ప్రకృతి విపత్తులు సంభవించిన సమయాల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టేలా అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉండాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. మాస్టర్ ట్రైనర్లుగా శిక్షణ పూర్తి చేసుకున్న ఐదుగురు ఆపద మిత్ర వాలంటీర్లు బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ను కలిశారు. జిల్లాలో 300 మంది ఆపద మిత్ర వాలంటీర్లు మొదటి విడత శిక్షణ పూర్తి చేసుకోగా, వారిలో నిజామాబాద్ జిల్లా నుండి ఐదుగురిని, ఖమ్మం జిల్లా నుండి ఐదుగురు, నల్లగొండ జిల్లా నుండి పది మందిని మాస్టర్ ట్రైనింగ్ కోసం ఎంపిక చేసి బెంగళూరులోని ఆర్.ఏ.ముండ్ కూరు ఫైర్ అండ్ ఎమర్జెన్సీ సర్వీసెస్ అకాడమీలో 21 రోజుల పాటు మరింత మెరుగైన శిక్షణ అందించారు. నిజామాబాద్ జిల్లా నుండి



ఎన్.సురేఖ, జె.జమున, బి.రాజు, టి.వెంకటేష్, జి.సునీల్ లు శిక్షణను పూర్తి చేసుకుని వచ్చిన సందర్భంగా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ వారిని అభినందిస్తూ, మాస్టర్ ట్రైనర్ సర్టిఫికెట్లను అందజేశారు. మూడు వారాల పాటు బెంగళూరులో అందించిన శిక్షణలో నేర్చుకున్న అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎన్.డీ.ఆర్.ఎఫ్, ఎస్.డీ.ఆర్.ఎఫ్, బృందాలు ప్రతీ చోట అందుబాటులో ఉండే అవకాశాలు లేనందున, విపత్తు సమయాలలో తక్షణమే స్పందించి సహాయ కార్యక్రమాలు చేపట్టేలా ఆపద మిత్ర వాలంటీర్లకు శిక్షణ అందించడం జరుగుతోందని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ తెలిపారు. మాస్టర్ ట్రైనింగ్ పూర్తి చేసుకున్న వాలంటీర్లు మిగతా వాలంటీర్లకు విపత్తులు సంభవించిన సమయాల్లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఆస్తి, ప్రాణ నష్టాన్ని ఎలా నివారించాలి అనే అంశాలపై మెళుకువలు తెలుపాలని సూచించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను గుర్తుంచుకుని, విపత్తులు వాటిల్లిన సమయాల్లో సుశిక్షితులైన సైనికుల వలె సమర్థవంతంగా సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా వాలంటీర్లు తమ అనుభవాలను, మాస్టర్ ట్రైనింగ్ లో నేర్చుకున్న అంశాల గురించి వివరాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ డి-సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## దొంగను పట్టించిన ఇనుప రాడు

**సూర్య- నవీపేట్**



ఇనుప రాడు దొంగను పట్టించిన ఘటన మండలంలో వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే. బతుకుదెరువు కోసం యంచ గ్రామంలో నివాసం ఉంటూ ఇటుక వ్యాపారం చేసే మహారాష్ట్రలోని కారేగావ్ పట, గోలెగావ్ కు చెందిన జాక్వాట్ వాడ్ పీరాజీ అల్జాపూర్ గ్రామ శివారులో ఇటుక బట్టీలు ఏర్పాటు చేసి ట్రాక్టర్ ద్వారా ఇటుకను విక్రయిస్తుంటాడు. జాతీయ రహదారి 161నిర్మాణంలో భాగంగా యంచ గ్రామ శివారులో గోదావరి నది వంతెన పై నూతనంగా నిర్మిస్తున్న వంతెన పనుల నిమిత్తం నిలువ ఉంచిన ఇనుప రాడ్లపై కన్నేసిన పిరాజీ రాత్రి సమయంలో ట్రాక్టర్ లో తీసుకెళ్లిన ఇటుకను కాలి చేసి వచ్చే ప్రతి సారి దొంగతనానికి పాల్పడుతూ ఇనుప రాడ్లను కొద్దికొద్దిగా ట్రాక్టర్ లో నింపుకొని తీసుకొచ్చి ఇంటిదగ్గర నిల్వ చేశాడు. అలా సుమారు మూడు టన్నుల వరకు ఇనుప రాడ్లను దొంగిలించి ఇంటి పరిసరాలలో నిలువ చేశాడు. మంగళవారం రాత్రి ఎప్పటిలాగే ట్రాక్టర్ లో ఇనుప రాడ్లను తీసుకొని వస్తుండగా ట్రాక్టర్ లో నుండి ఒక ఇనుప రాడు రోడ్డుపై పడి పోయింది. బుధవారం ఉదయం రోడ్డుపై ఇనుప రాడ్ ను గమనించిన వంతెన నిర్మాణ సిబ్బంది ఇనుప రాడ్ దగ్గరికి వెళ్లి చూడగా రాత్రి సమయంలో ట్రాక్టర్ లో తీసుకెళుతున్న ఇనుప రాడ్లు కిందికి జారి రోడ్డుపై గీతలు ఏర్పడ్డాయి. గీతలను గమనించిన వంతెన నిర్మాణ సిబ్బంది గీతలను అనుసరిస్తూ వెళ్లగా పిరాజీ నివాసం ఉంటున్న ఇంటికి తీసుకెళ్లాయి. ఇంటి వద్ద నిలువ ఉంచిన ఇనుప రాడ్లను చూసి బిత్తర పోయారు. దొంగతనం బయటపడటంతో విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఆవక్కయ్యారు. ఇది ఒక్కడి వల్ల జరిగే పని కాదని అతనికి ఇతరులు సహకరించి ఉంటారని, గ్రామంలో జరిగిన బైక్ దొంగతనాలకు కూడా పాల్పడి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దొంగతనానికి పాల్పడ్డ పిరాజీ పరారీలో ఉన్నట్టు తెలిసింది. అనూష ప్రాజెక్ట్స్ లిమిటెడ్ మేనేజర్ పార్థసారథి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామని ఎస్సై తిరుపతి తెలిపారు.

## పుట్టిన రోజు సందర్బంగా మెగా రక్త దాన శిబిరం

**సూర్య కమ్మర్ పల్లి**



బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ గౌరవ డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా హాస కొత్తూర్ మరియు చౌట్పల్లి భారతీయ జనతా పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో హాసకొత్తూర్ విజేత కళా సంఘ భావనంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో సుమారుగా 100 మందికి పైగా రక్తదానం చేయడం జరిగింది. ఈ చక్కటి కార్యక్రమంలో కమ్మర్ పల్లి మండల పార్టీ అధ్యక్షుడు బద్దం రమేష్ రెడ్డి,మరియు ప్రధాన కార్యదర్శులు సోమ నరేష్, సున్నపు మోహన్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు సతీష్, బీజేవైఎం పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి గణేష్, కొమ్ముల సంతోష్, మరియు అన్ని మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ యొక్క మెగా రక్తదాన శిబిర కార్యక్రమాన్ని రెడ్ క్రాస్ సొసైటీ వారు నిర్వహించడం జరిగింది.

## పిసిసి అధ్యక్షుని కలిసిన పిట్ల శ్రీధర్

**సూర్య బాన్సువాడ రూరల్**



పిసిసి అధ్యక్షడు మహేష్ కుమార్ గౌడ్ను జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షుడు పిట్ల శ్రీధర్ మర్యాద పూర్వ కలిసి వడ్డెర సమాజానికి సంబంధించిన పలు కీలక సమస్య లపై వివరణాత్మకంగా చర్చించా రు.చర్చల్లో జాతీయ అధ్యక్షులు రూపాని లోకానాథం,రాష్ట్ర అధ్యక్షులు వల్లేపు శివకుమార్, జాతీయ కార్యదర్శి బత్తుల లక్ష్మీకాంతయ్య తదితర నాయకు లు పాల్గొన్నారు.వడ్డెర సమాజానికి సంబంధించిన ప్రధాన డిమాండ్ల ను ప్రతిపాదిస్తూ వినతి పత్రాన్ని సమర్పిం చారు.వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలి,ప్రతి వడ్డెర కుటుంబానికి నాణ్యమైన ఉచిత విద్య మరియు వైద్య సేవలను ప్రభుత్వం అందించాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వడ్డెరలకు తగిన ప్రాధాన్య తతో ఎక్కువ సీట్లు, నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.అర్హులైన ప్రతి వడ్డెర కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి మైనింగ్ రంగంలో వడ్డెర లకుఉన్న20%రిజర్వేషన్ను వెంటనే అమలు చేయాలి. ప్రభుత్వ కాంట్రాక్టుల్లో తగ్గించిన రిజర్వేష న్ను పునరుద్ధ రించి, 20% రిజర్వేషన్తో పనులు కేటాయించాలనీ 50 ఏళ్లు దాటిన వడ్డెర కార్మికులకు పెన్షన్, ప్రమా దాలకు 20 లక్షల ఇన్సూ రెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. అత్తాపూర్లో కేటాయించిన స్థలంలో 10 కోట్లతో వడ్డెర భవన్ నిర్మాణం చేపట్టాలి.ఉప్పల్ బగాయత్లో కేటాయించిన స్థలంలో 20 కోట్లతో వృత్తి శిక్షణ కేంద్రం నిర్మించలి .వడ్డెరల సంప్రదాయ వృత్తి సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకొని JCBలు, హిటాచీలు, కాంప్రెసర్లు, ట్రాక్టర్లు వంటి యంత్రాలను సబ్సిడీపై అందించాలి.. అర్హులైన ప్రతి వడ్డెరకు ఉచిత లేబర్ కార్డులు అందించాలి.వడ్డెరలకు సామాజిక భద్రతకల్పించాలన్నారు. కార్యక్రమంలో జాతీయ వడ్డెర సంఘం నాయకులు పల్లపు రమేష్, దండుగుల శేఖర్, ముద్దంగుల ఆంజనేయులు, సంపంగి శంకర్, బోదాసు రవి, గోగుల రమేష్, వరికుప్పల సుధాకర్, వరికుప్పల భాషయ్య, గుంజి నరసింహ, దండుగల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బాధ కుటుంబాలను పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోహన్ రెడ్డి

**సూర్య కమ్మర్ పల్లి**



హాసకొత్తూర్ గ్రామంలో పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి ఇటీవల మరణించిన వారి కుటుంబాలను బడుకల గంగారం, జుంబత్ గంగ సాయమ్మలను పరామర్శించారు.అదేవిధంగా కిడ్నీ సమస్య అనారోగ్యంతో బాధపడుతున్న ఏనుగు మోహన్ రెడ్డిని కూడా పరామర్శించాడు. ఈ కార్యక్రమంలో కమ్మర్ పల్లి మండల పార్టీ అధ్యక్షుడు సంకట రవి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బుచ్చన్న, గ్రామ యూత్ పార్టీ అధ్యక్షుడు బద్దం రవి,రేవతి గంగాధర్, తిప్పిరెడ్డి శ్రీను, లింగారెడ్డి, పడల మల్లేష్, మేకల క్రాంతి, పెద్ది సృజన్, ఏనుగు రాజేశ్వర్, కుందేటి శ్రీను,శంకర్,మల్లేష్ యాదవ్,కాంగ్రెస్ నాయకులు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## లింగంపేటలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

**సూర్య,లింగంపేట్**



తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతిని లింగంపేట్ మండల రజకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.రజక సంఘం మండల అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతంగ పోరాటంలో తొలి భూపోరాటం చేసింది చాకలి ఐలమ్మ అన్నారు భూమికోసం భుక్తి కోసం ప్రజల విముక్తి కోసం తిరుగుబాటు చేసి దండెతిందన్నారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు మెతుకు సాయిలు,సంఘ సద్గురు పాల్గొన్నారు.

## ఓటరు తుది జాబితా,ను నోటీస్ బోర్డ్ పై ప్రదర్శన

**- ఎంపీడీవో అతినారపు ప్రకాష్**

**సూర్య ఎల్లారెడ్డి**



ఓటరు తుది జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలను బుధవారం మండల కార్యాలయంలో నోటీస్ బోర్డ్ పై ఎంపీడీవో అతినారపు ప్రకాష్ ప్రదర్శించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ బుధవారం మండలంలోని 31 గ్రామ పంచాయతీల జాబితాను, పోలింగ్ కేంద్రాల వివరాలను మండల పరిషత్ కార్యాలయంలో ఓటరు జాబితా పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన సమాచారాన్ని నోటీస్ బోర్డులపై ప్రదర్శించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీలు, తదితరులు పాల్గొన్నారు

## లబ్ధిదారులకు మంజూరైన నూతన రేషన్ కార్డుల పంపిణి

**సూర్య బాల్కొండ/ముప్కాల్**



ముప్కాల్ మండల కేంద్రంలోని నల్లూరు గ్రామంలో లబ్ధిదారులకు మంజూరైన 45 రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందిగత 10 సంవత్సరాలు పాలనలో లబ్ధిదారులకు రేషన్ కార్డు ఇవ్వడం జరగలేదు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రేషన్ కార్డులకు శ్రీకారం చుటింది అలాగే మంజూరైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడం జరిగిందని ఇంకా ముందు ముందు లబ్ధిదారులకు పథకాల అమలు చేస్తామని చెప్పడం జరిగింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రి సీతక్కకు బాల్కొండ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ కు ధన్యవాదాలు తెలుపడం జరిగింది కార్యక్రమంలోగ్రామ అధ్యక్షుడు బర్కం గంగాధర్. బొంబాయి రాజు రమణ, ఫణిందర్ గౌడ్, అక్కవత్రి ప్రవీణ్ కుమార్,పాతని పెద్ద గంగాధర్, సాయికుమార్, బర్కం శ్రీనివాస్, బర్కం గంగాధర్, చెన గంగారం, రేషన్ డీలర్ల ప్రెసిడెంట్ కే తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## దళిత బహుజన సమాజానికి ఆమె ధైర్యం ఘనంగాచాకలి ఐలమ్మ వర్ధంతి

**- అదనపు కలెక్టర్ చందర్ నాయక్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ వీరనారి చాకలి ఇలమ్మ వర్ధంతి కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఎల్.బి. చందర్ , అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వీనా చాకలి ఇలమ్మ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ "చాకలి ఐలమ్మ తెలంగాణ రైతాంగ పోరాటానికి చిహ్నం. దళిత-బహుజన సమాజానికి ఆమె ధైర్యం, పోరాటస్ఫూర్తి నింపిన మహనీయురాలు. ఆమె త్యాగం, వీరస్వభావం తరతరాలకు ఆదర్శం" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో. అలాగే జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జయరాజ్ , సహాయ బీసీ అభివృద్ధి అధికారి చక్రధర్ బహుజన సంఘాల నాయకులు కొత్తపల్లి మల్లయ్య, నాగభూషణం, రాజయ్య , శ్రీకాంత్,నాగరాజు, రాజేశ్వర్, పవన్, అశ్వక్, విజయానంద్, సునీత, విజయ,జిల్లా అధికారులు మరియు పలువురు ప్రభుత్వ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరు సేవాదృక్పధ తత్వాన్ని అలవర్చుకోవాలి

**- అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ గట్టు బస్వా రెడ్డి - లయన్స్ క్లబ్ కమ్మర్ పల్లి సభ్యుల ప్రమాణ స్వీకారం**

**సూర్య కమ్మర్ పల్లి**

ప్రతి ఒక్కరు సేవా దృక్పధ తత్వాన్ని అలవర్చుకోవాలని,అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ గట్టు బస్వా రెడ్డి పేర్కొన్నారు. మంగళ వారం రాత్రి మండల కేంద్రంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్లో జరిగిన లయన్స్ క్లబ్ ఆఫ్ కమ్మర్ పల్లి నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఆయన విశిష్ట అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజలకు తన వంతుగా సేవ చేయాలన్న సేవ గుణమున్నవారికి లైన్స్ క్లబ్ ఒక వేదికగా దోహదపడుతుందన్నా రు.ఎవరైనా సరే చేసిన సహాయాన్ని మర్చిపోయి, ఇతరుల నుండి పొందిన సహాయాన్ని మాత్రమే గుర్తుంచుకోవాలన్నారు.లైన్స్ క్లబ్ ద్వారా అందిస్తున్న సేవలను ఆయన కొనియాడారు.అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన లైన్స్ క్లబ్ డిస్టిక్ గవర్నర్ అమర్నాథ్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్



అంతర్జాతీయ సంస్థ సుమారుగా 200 పైగా దేశాలలో సేవలందిస్తున్న ఏకైక సంస్థ అన్నారు.లయన్స్ క్లబ్ లో సభ్యత్వం పొందడం ద్వారా కలిగే ఉపయోగాలు వివరించారు.లయన్స్ క్లబ్ అందిస్తున్న సేవల్లో భాగంగా సోషల్ సర్వీస్,క్లబ్ ద్వారా పేదవారికి సహాయం చేయడం,ఆరోగ్య సమస్యలు ఉన్న,కంటి చూపు కంటి మోతి బిందు వంటి ఆపరేషన్లు, గుండెకు సంబంధించిన ఆపరేషన్లు, లయన్స్ క్లబ్ ద్వారా ఉచితంగా చేయబడతాయని తెలిపారు.అంతకు ముందు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి,లైన్స్ క్లబ్ కమ్మర్ పల్లి నూతన కార్యవర్గం, సభ్యుల చేత ప్రమాణస్వీకారం చేయించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం సందర్భంగా చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ బసవేశ్వర్,రాజన్న, విశ్వనాథ్,సుధీర్ బాబు,చైతన్య సురేష్,లైన్స్ క్లబ్ కమ్మర్ పల్లి మండల అధ్యక్షులు లుక్క గంగాధర్,ప్రధాన కార్యదర్శి నెలిమెల గంగారెడ్డి,కోశాధికారి తెడ్డు రమేష్, పాలేపు నర్సయ్య,బద్దం రాజశేఖర్,సుంకరి విజయ్ కుమార్,ఏలేటి గంగాధర్,కనక గంగాధర్, నరేందర్,పడిగేలా ప్రవీణ్, లింగారెడ్డి, అహ్మద్, గుండోజి రవి,చంద్రశేఖర్, రాజేశ్వర్ ,ప్రతిబ్, పవన్,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోకపోతే బీసీ సభను అడ్డుకుంటాం!

**-బారాస మాజీ ఎమ్మెల్యే నల్లమడుగు సురేందర్**

**సూర్యఎల్లారెడ్డి**



ఇటీవల కురిసిన భారీ వర్షాలు వరదల కారణంగా నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించకుంటే బీసీ సభను అడ్డుకుంటామని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ స్పష్టం చేశారు. బుధ వారం సాయంత్రం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని బారస క్యాంపు కార్యాల యంలో పాత్రికేయు లతో సమావేశం నిర్వహించారు ఈ సమా వేశంలో ఆయన మాట్లాడుతూ యోజకవర్గంలో పర్యటిస్తూ బాధితులను పరామర్శిస్తూ మీకు బారాస పార్టీ అండగా ఉంటుందని ధైర్యంగా ఉండా లని అన్నారు పంట పొలాలు నష్టపోయిన రైతులను నేటికీ ఆదుకోలేదని, రైతుల పట్ల సీఎం కు, స్థానిక ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల నియోజకవ ర్గానికి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి రైతులను పరామర్శించకుండా హెలి క్యాప్టర్ లో ఏరియల్ సర్వే పేరిట హారయాత్రకి వచ్చి వెళ్లినట్లుగా ఆయన పర్యటన సాగింది అన్నారు. ప్రత్యేక నిధులతో కూడిన ప్యాకేజీ ఇస్తారనుకు ంటే పది రూపాయలు కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. రెండు, మూడు రోజుల్లో ప్యాకేజీ ప్రకటించకపోతే బీసీ సభ ను నియోజకవర్గ రైతులతో కలిసి అడ్డుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పంట నష్టపోయిన రైతుకు ఎకరానికి లక్ష చొప్పున పరిహారం అం దజేయాలని డిమాండ్ చేశారు. అలాగే రైతులకు సంబందించిన బోర్ మోటార్లు వరదలో కొట్టుకు పోయాయని వారికి వెంటనే ప్రభుత్వం కొత్త మోటార్లు అందజేయాలని అన్నారు. బీసీల పట్ల చిత్తశుద్ధి లేని పార్టీ కాం గ్రెస్ పార్టీ అని మాజీ ఎమ్మెల్యే విమర్శించారు. బీసీ సభ పేరిట సీఎం రేవంత్ రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని, బీసీల పట్ల చిత్తశుద్ధి లేని ప్రభుత్వం ఓట్ల కోసమే బీసీ సభ పేరిట కొత్త నాటకానికి తెరతీసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు ముదాం సాయిలు, కపిల్ రెడ్డి, సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింలు, బారాస మండల,పట్టణ అధ్యక్షులు జలంధర్ రెడ్డి, ఆదిమూలం సతీష్ గుప్తా, భారసా నాయకులు, ఇమ్రాన్, అరవింద్ గౌడ్, పృథ్వీరాజు, గంగారెడ్డి, మనోజ్, బర్కత్, దయాకర్ పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి

**- సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి కందుకూరి చంద్రశేఖర్**

**సూర్య కామారెడ్డి టౌన్**



భూమికోసం భుక్తి కోసం వెట్టిచా కిరి విముక్తి కోసం జరిగిన మ హెూత్తర వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను ఈనెల 10 చాకలి ఐలమ్మ వర్ధంతి నుండి 17 వరకు జరిగే సాయుధ పోరాట వారోత్సవాలను జయ ప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కందుకూరి చంద్రశేఖర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో నిజాం పాలనలో జరుగుతున్న దోపిడీ పీడన వెట్టిచాకిరికి దొరల జమీందారులు జాగిర్దారులకు వ్యతిరేకంగా జరిగిన మహత్తర పోరాటంలో కమ్యూనిస్టు యోధాను యోధులు అనేక త్యాగాలు చేసి ప్రజల కండగా నిలబడ్డారని అన్నారు. పోరాటంలో 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారని మూడు వేల గ్రామ రాజ్యాలు ఏర్పడ్డాయని, వెట్టిచాగిరి రద్దు చేయబడిందని జమీందారులను గ్రామాల నుండి తరిమికొట్టారని అన్నారు.ఇలాంటి మహత్తర పోరాట చరిత్రను బిజెపి వక్రీకరించి ముస్లిం రాజుకు వ్యతిరేకంగా హిందూ ప్రజలు పోరా టంగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఆ పోరాటంలో అనేకమంది ముస్లింలు ముగ్దీమ్ మోయిద్దిన్, సోయబుల్లా ఖాన్,షేక్ బందగి తదితరులు నిజాం పాలన వ్యతిరేకంగా విరోచితంగా పోరాడారని అన్నారు. ఈ రాష్ట్రంలో సాయుధ పోరాట నిజమైన వారసులు కమ్యూని స్టులేనని అన్నారు. ఈ చరిత్రను జరపాలని చూస్తే సూర్యునిపై ఉమ్మేసి నట్టేనని అన్నారు. ఈనెల పది నుండి 17 వరకు జరిగే సాయుధ పోరాట వారోత్సవాలను పల్లె పల్లెల్లో ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు వెంకట్ గౌడ్ కొత్త నరసింహులు ఎండి ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

**- చాకలి ఐలమ్మ సాహసం స్ఫూర్తిదాయకం...! - ఆడపిల్లలు చాకలి ఐలమ్మ ను స్ఫూర్తిగా తీసుకోనీ ముందుకు సాగాలి**

**- ఇంచార్జి ప్రిన్సిపల్, వి .శంకరయ్య**

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికార విభాగం ఆధ్వర్యంలో బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.కళాశాల అధ్యాపకులు, సిబ్బంది,విద్యార్థులు వీరనారి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వీరనారి ఐలమ్మ సాహసాన్ని తెలిపే డాక్యుమెంటరీనీ ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ వి. శంకరయ్య మా ట్లాడుతూ.... నిరక్షరాస్యురాలైన ఐలమ్మ స్థానిక దొరల ఆగడాలను ధిక్కరించి కోర్టులో గెలిచింది. నిజాం రాజుకు, దొరలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో భూ పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచింది. సబ్బండ వర్గాల హక్కులఉద్యమానికి చాకలి ఐలమ్మ ప్రతీక.ఆడపిల్లలు ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకొని ధైర్యంగా ముందుకు సాగాలి అన్నారు అనంతరం.వైస్ ప్రిన్సిపాల్, చరిత్ర విభాగం అధ్యక్షులు డాక్టర్ ఎం. చంద్రకాంత్ మాట్లాడుతూ... దొరలు,భూస్వాముల ఆగడాలను ప్రశ్నించిన చాకలి ఐలమ్మ ఎందరికో ఆదర్శంగానిలిచింది. తెలంగాణ సాయుధ పోరాట కాలంలో ఆమెది గొప్ప చరిత్ర అన్నా రు.ఈ కార్యక్రమంలో



మహిళా సాధికార విభాగం సమన్వయకర్త డాక్టర్ ఎస్. గోదావరి,ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికా రులు చంద్రకాంత్, రాణి, అధ్యాపకులు జె.శివ కుమార్, నాగానిక, డాక్టర్ బి. అరుణ్ కుమార్, డాక్టర్ గంగారెడ్డి, కృష్ణ ప్రసాద్, రాణి, సంతోష్, రాజు, స్వప్న, సురేశ్ రెడ్డి, మహమూద్, మోయిన్, కిరణ్ కుమార్, సంగీత, విద్యార్థులు పాల్గొన్నారు.

## అణచివేతపై ధిక్కార పతాక చాకలి ఐలమ్మ

**- మున్సిపల్ కమిషనర్ మహేష్**

**సూర్య ఎల్లారెడ్డి**



అణచివేత.. దమనకాండలపై ఎగురవేసిన ధిక్కార పతాక చాకలి ఐలమ్మ అని ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్ మహేష్ కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా , బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలో చాకలి ఐలమ్మ, విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు తెలంగాణ గడ్డపై దొరల అహంకారానికి... నిరంకుశత్వానికి వ్యతిరేకంగా 80 ఏళ్ల క్రితమే జంగ్ సైరన్ ఊదిన యోధురాలు ఐలమ్మ అని అన్నారు. సమ్మక్క.. సారక్క...చాకలి ఐలమ్మల స్ఫూర్తితోనే ఆడపిల్లలు ధైర్యంగా ముందుకు సాగాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డ్ ఇన్చార్జులు, అంజన్న, సూర్య వర్ధన్, కాశిరాం, జ్యోతి, సుజాత, మెప్మా ఆర్పీలు, కిరణ్, సోనీ ఠాకూర్, స్వర్ణలత, భవాని, తదితర సిబ్బంది,పాల్గొన్నారు.

## శరవేగంగా క్రెడా భవన నిర్మాణ పనులు

**- రియల్ ఎస్టేట్ వ్యాపారానికి కొత్త ఊపు**

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అండ్ ఏజెంట్స్ అసోసియేషన్ (క్రెడా - KREDAA 50/2016) ఆధ్వర్యంలో భవన నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ప్రస్తుతం సంఘంలో 300 మంది సభ్యులు ఉన్నారు. భవనం పూర్తయితే కామారెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారానికి కొత్త ప్రాధాన్యత లభించనుంది.హైదరాబాద్ క్రెడాయి తర్వాత రాష్ట్రంలోనే ఏకైక రిజిస్ట్రేషన్ పొందిన రియల్ ఎస్టేట్ వ్యాపార సంఘంగా కామారెడ్డి క్రెడా ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. గత కొంతకాలంగా మందగమనంలో ఉన్న రియల్ ఎస్టేట్ వ్యాపారం తిరిగి ఊపందుకుంటుందని, దసరాకు కొత్త రెక్కలు వస్తాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.ఈ సందర్భంగా క్రెడా అధ్యక్షులు లక్ష్మీ నరసగౌడ్, మాజీ అధ్యక్షులు గంజి సతీష్, ఉపాధ్యక్షులు దేవదాసు, కార్యదర్శి రామ చందర్, సభ్యులు శ్రీనివాస్, రాజ్‌కుమార్, రాధాకిషన్, బద్దం రాజు, చిన్నశివారెడ్డి, దేవసేన పటేల్, సంజీవరెడ్డి, రామాగౌడ్, మైపాల్, యోగేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.క్రెడా భవన నిర్మాణం, ఇస్కాన్ టెంపుల్ భూమి పూజ, కొత్త పరిశ్రమల ప్రారంభం, రింగ్ రోడ్ ప్రణాళికలు అన్ని ఇవి కలసి కామారెడ్డికి మళ్లీ రియల్ బూమ్ రాబోతుందనే నమ్మకాన్ని వ్యాపార వర్గాల్లో పెంచుతున్నాయి.

## దురుసు గా ప్రవర్తించిన బార్ మేనేజర్ పై చర్యలు తీసుకోవాలి

**- మాజీ సిడిసి చైర్మన్ ఐరేని నర్సయ్య**

**సూర్యకామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సిరిసిల్ల రోడ్ చిల్లీస్ బార్ మేనేజర్ దురుసు గా ప్రవర్తించారని సి డి సి మాజీ చైర్మన్ ఐరేని నర్సయ్య ఆరోపించారు. బుధవారం ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. చిల్లిస్ బార్ లో మద్యం సరిగా లేదని దుర్వాసన వస్తుందని చెప్పడంతో బార్ మేనేజర్ తన సిబ్బందితో వచ్చి దురుసుగా మాట్లాడడమే కాకుండా నానా దుర్భాషలాడాలని అతనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. పోలీసులకు సమాచారము అందించగా వారు వచ్చి మేనేజర్ వ్యవహరించిన తీరును పోలీసులు ప్రత్యక్షంగా చూశారని అతనిపై చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. కనీస సౌకర్యాలు లేకుండా రెట్టింపు ధరలతో మద్యం విక్రయిస్తున్నా రని ప్రశ్నిస్తే దాడులకు దిగుతున్నారని ఇలాంటి వారిపై పోలీసులు, ఎక్సైజ్ శాఖ, ఫుడ్ ఇన్స్పెక్టర్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. నాణ్యతలేని ఆహార పదార్థాలు పెట్టి బిల్లులను ఇష్టానుసారంగా వసూలు చేస్తున్నారని అన్నారు. ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవడమే కాకుండా నాణ్యతలేని ఆహార పదార్థాలు విక్రయిస్తున్నందున అధికారులు విచారణ జరిపి సీజ్ చేయాలని అన్నారు. లేకుంటే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఇక సామాన్యుల పరిస్థితి దారుణంగా ఉందని ఆయన పేర్కొన్నారు. బారులో నిబంధనల కు విరుద్ధంగా ఆరపదార్థాలతో పాటు మద్యం విక్రయాలు రెట్టింపు ధరలతో విక్రయిస్తూ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి అధికారులతో కుమ్మక్కై సామాన్యుల పై దౌర్జన్యం చేస్తున్నారని వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో దోమకొండ మండల నాయకులు బత్తిని సిద్ధిరాములు, రాజేశ్వర్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.